www.PapaCambridge.com

Cambridge International A Level

**Cambridge International Examinations**
Cambridge International Advanced Level

**TELUGU** **9690/04**

Paper 4 Texts **October/November 2014**

**2 hours 30 minutes**

Additional Materials: Answer Booklet/Paper

*7477807154*

**READ THESE INSTRUCTIONS FIRST**

If you have been given an Answer Booklet, follow the instructions on the front cover of the Booklet.
Write your Centre number, candidate number and name on all the work you hand in.
Write in dark blue or black pen.
Do not use staples, paper clips, glue or correction fluid.
DO **NOT** WRITE IN ANY BARCODES.

Answer any **three** questions, each on a different text. You must choose **one** from Section 1, **one** from Section 2 and **one other**.
Write your answers in **Telugu** on the separate answer paper provided.
Dictionaries are **not** permitted.
You may **not** take set texts into the examination.
You should write between 500 and 600 words for each answer.
You are advised to divide your time equally between your answers.

At the end of the examination, fasten all your work securely together.
The number of marks is given in brackets [ ] at the end of each question or part question.

**ఈ సూచనలను ముందుగా చదవండి**

మీకు సమాధాన పత్రం అందించబడితే దాని ముఖపత్రం మీది సూచనలను పాటించండి.
నిర్దేశించిన స్థలాలలో మీ సమాధాన పత్రాలన్నిటి మీద మీ పేరు, కేంద్రం సంఖ్య, అభ్యర్థి సంఖ్య రాసి నింపండి.
ముదురు నీలం లేదా నలుపు రంగు సిరా కలాలనే వాడండి.
స్టేపిల్సు, పేపరు క్లిప్పులు, గ్లూ లేదా చెరుపుడు ద్రవాలు వాడకండి.
**బార్‌కోడ్‌ల మీద ఏమీ రాయవద్దు.**

**మొదటి విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండవ విభాగంలో** ఒక ప్రశ్నను, **రెండు విభాగాల నుండి** మరొక ప్రశ్నను వేర్వేరు పాఠ్యాలకు చెందిన వాటిని ఎన్నుకొని, మొత్తం **మూడు** ప్రశ్నలకు సమాధానాలు రాయండి.
విడిగా అందించిన సమాధాన పత్రంలో మీ సమాధానాలను **తెలుగులో** రాయండి.
పదకోశాలకు అనుమతి లేదు.
పాఠ్యగ్రంథాలను పరీక్ష గది లోకి తీసుకురా కూడదు.
మీరు రాసే ప్రతి సమాధానం 500 పదాలకు తగ్గకుండా, 600 పదాలకు మించకుండా ఉండాలి.
ఇచ్చిన కాల వ్యవధిని అన్ని ప్రశ్నలకు సమంగా విభజించుకొని సమాధానాలు రాయండి.

పరీక్ష రాయటం పూర్తి అయిన తర్వాత మీ సమాధాన పత్రాలను అన్నిటినీ ఒకటిగా గుదికూర్చి కట్టండి.
ప్రతి ప్రశ్నకు లేదా ప్రశ్నాంశానికి చివర [ ] కుండలీకరణం గుర్తుల్లో గుణాలు సూచించబడ్డాయి.

This document consists of **5** printed pages and **3** blank pages.

DC (RW/SW) 88801/2
© UCLES 2014

CAMBRIDGE International Examinations

**[Turn over**

www.PapaCambridge.com

## విభాగం 1

1 *ధూర్జటి,* *జీవుని వేదన – శ్రీకాళహస్తీశ్వర శతకము:*

మ. నిను సేవింపఁగ నాపదల్ పొడమనీ, నిత్యోత్సవం బబ్బనీ,
జనమాత్రుం డననీ, మహాత్ముఁ డననీ, సంసార మోహంబు పై
కొననీ, జ్ఞానము గల్గనీ, గ్రహగతుల్ కుందింపనీ, మేలు వ
చ్చిన రానీ – యవి నాకు భూషణములే! శ్రీకాళహస్తీశ్వరా!

శా. ఏ వేదంబు పఠించె లూత? భుజగం బే శాస్త్రముల్ సూచె? తా
నే విద్యాభ్యసనం బొనర్చెఁ గరి? చెంచే మంత్ర మూహించె? బో
ధావిర్భావ నిదానముల్ చదువులయ్యా? కావు; నీ పాద సం
సేవాసక్తియె కాక జంతుతతికిన్ – శ్రీకాళహస్తీశ్వరా!

శా. నిన్నున్ నమ్మిన రీతి నమ్మ నొరులన్; నీకన్న నాకెన్న లే
రన్నల్ దమ్ములు, తల్లిదండ్రులు, గురుం డాపత్సహాయుండు; నా
యన్నా! యెన్నడు నన్ను సంసృతి విషాదాంభోధి దాటించి య
చ్ఛిన్నానంద సుఖాబ్ధిఁ దేల్చెదొ కదే! శ్రీకాళహస్తీశ్వరా!

శా. ఎన్నేళ్ళుందును? ఏమి గందు నిఁక? నే నెవ్వారి రక్షించెదన్?
నిన్నే నిష్ఠ భజించెదన్; నిరుపమోన్నిద్రా ప్రమోదంబు నా
కెన్నండబ్బెడు? నెంత కాల మిఁక నే నిట్లున్న నేమయ్యెడిన్?
జిన్నం బుచ్చక నన్ను నేలుకొనవే శ్రీకాళహస్తీశ్వరా!

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యభాగం ఆధారంగానూ, మీరు చదివిన పాఠ్యభాగం ఆధారంగానూ కవి వ్యక్తం చేసిన ఆత్మసమర్పణ భావాన్ని వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యభాగం ఆధారంగా కవి ధూర్జటి భగవంతుని చేరటానికి పొందిన ఆర్తిని వర్ణించండి. [25]

© UCLES 2014

www.PapaCambridge.com

**2** **పెద్దన,** *మనుచరిత్రము:*

సీ. ముడిచిన యొంటి కెంజెడ మూయ ముప్పన్నె
　　మెగము తోలు కిరీటముగ ధరించి
కకపాల కేదార కటక ముద్రిత పాణిఁ
　　గుఱుచ లాతాముతోఁ గూర్చి పట్టి
యైణేయమైన యొడ్డాణంపు లవణిచే
　　నక్కళించిన పొట్ట మక్కళించి
యారకూటచ్ఛాయ నవఘళింపఁగఁ జాలు
　　బడుగు దేహంబున భస్మ మలఁది
తే. మిట్ట యురమున నిడు యోగ పట్టె మెఱయఁ
జెవుల రుద్రాక్ష పోఁగులు చవుకళింపఁ
గావి కుబుసంబు జల కుండికయును బూని
చేరెఁ దద్గేహ మౌషధ సిద్ధుఁ డొకఁడు.

తే. ఇట్లు చనుదెంచు పరమయోగీంద్రుఁ గాంచి
భక్తి సంయుక్తి నెదురేగి, ప్రణతుఁ డగుచు
నర్ఘ్యపాద్యాది పూజనం బాచరించి
యిష్ట మృష్టాన్న కలన సంతుష్టుఁ జేసి

కం. ఎందుండి యెందుఁ బోవుచు
నిందుల కేతెంచినార లిప్పుడు? విద్వ
ద్వందిత! నేఁడు గదా మ
న్మందిరము పవిత్ర మయ్యె; మాన్యుఁడ నైతిన్.

తే. మౌనినాథ! కుటుంబ జంబాల పటల
మగ్న మాదృశ గృహమేధి మండలంబు
నుద్ధరింపంగ నౌషధ మొండు గలదె?
యుష్మ దంఘ్రి రజో లేశ మొకటి దక్క.

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యభాగంలోనూ, మీరు చదివిన పాఠ్యం ఆధారంగానూ ప్రవరుని ఇంటికి వచ్చిన సిద్ధుడిని కవి వర్ణించిన విధానం, ఆ సిద్ధుడిని ప్రవరుడు గౌరవించిన విధానం తెలపండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యం ఆధారంగా పెద్దన కవితా గుణాలను వివరించండి. [25]

© UCLES 2014

www.PapaCambridge.com

3 **శ్రీశ్రీ,** జగన్నాధుని రథచక్రాలు:

పతితులార! / భ్రష్టులార!
బాధాసర్ప దష్టులార!
బ్రదుకు కాలి / పనికిమాలి
శనిదేవత రథచక్రపు
టిరుసులలో పడి నలిగిన
దీనులార! / హీనులార!
కూడు లేని / గూడు లేని
పక్షులార! భిక్షులార!
సఖులవలన పరిచ్యుతులు, / సంఘానికి బహిష్కృతులు --
జితాసువులు, / చ్యుతాశయులు,
హృతాశ్రయులు, / హతాశులై
ఏడవకం డేడవకండి!
మీ రక్తం కలగి కలగి / మీ నాడులు కదలి కదలి
మీ ప్రేవులు కనలి కనలి
ఏడవకం డేడవకండి.
ఓ వ్యథా నివిష్టులార! / ఓ కథావశిష్టులార!
పతితులార! / భ్రష్టులార!
బాధాసర్ప దష్టులార!
ఏడవకం డేడవకండి!
వస్తున్నా యొస్తున్నాయి...
జగన్నాధ,
జగన్నాధ,
జగన్నాధ రథచక్రాల్!
రథచక్రాల్,
రథచక్రాల్,
రథచక్రాల్, రథచక్రా
లొస్తున్నా యొస్తున్నాయి!

**(అ)** ప్రశ్న: ఈ పాఠ్యభాగంలోనూ, మీరు చదివిన పాఠ్యం ఆధారంగానూ కవి దీనుల కొరకు ప్రకటిస్తున్న ఊరట ఎటువంటిదో వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: మీరు చదివిన పాఠ్యం ఆధారంగా కవి ఉద్దేశించిన దీనుల కష్టాలు ఎటువంటివో వివరించండి. [25]

© UCLES 2014

www.PapaCambridge.com

## విభాగం 2

**4** **భమిడిపాటి రామగోపాలం,** ఇట్లు మీ విధేయుడు:

**(అ)** ప్రశ్న: ఈ కథలో రచయిత 'ఇట్లు మీ విధేయుడు' అనటంలోని ఔచిత్యాన్ని ఇతివృత్తం ఆధారంగా వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: 'ఇట్లు మీ విధేయుడు' కథ ఇతివృత్తాన్ని తెలిపి ఈ కథ ద్వారా రచయిత సమాజానికి చెప్పదలచుకున్న అంశాన్ని వివరించండి. [25]

**5** **ముప్పాళ రంగనాయకమ్మ,** *స్వీట్‌హోమ్–1:*

**(అ)** ప్రశ్న: *స్వీట్‌హోమ్–1* నవలలో చిత్రించబడిన విమల పాత్రను పరిచయం చేయండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: *స్వీట్‌హోమ్–1* నవలకు ఆ పేరు ఎట్లా తగి ఉన్నదో వివరించండి. [25]

**6** **ఇందిరా పార్థసారథి,** *కథ చెప్పిన నిజం:*

**(అ)** ప్రశ్న: ఈ నాటకంలో వాసంతి పాత్రతో ఇతర పాత్రలకు గల సంబంధాన్ని వివరించండి. [25]

**లేదా**

**(ఆ)** ప్రశ్న: ఈ నాటకంలో 'కథ చెప్పిన నిజం' ఏమిటో వివరించండి. [25]

© UCLES 2014

BLANK PAGE

www.PapaCambridge.com

© UCLES 2014

**BLANK PAGE**

www.PapaCambridge.com

© UCLES 2014

**BLANK PAGE**

www.PapaCambridge.com

Permission to reproduce items where third-party owned material protected by copyright is included has been sought and cleared where possible. Every reasonable effort has been made by the publisher (UCLES) to trace copyright holders, but if any items requiring clearance have unwittingly been included, the publisher will be pleased to make amends at the earliest possible opportunity.

Cambridge International Examinations is part of the Cambridge Assessment Group. Cambridge Assessment is the brand name of University of Cambridge Local Examinations Syndicate (UCLES), which is itself a department of the University of Cambridge.

© UCLES 2014